చర్లపల్లి, జనవరి 20: చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు కనకరాజుగౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావును సోమవారం కలిసిన నాయకులు కనకరాజుగౌడ్, వంజరీ ప్రవీణ్, కుమార్‌స్వామి, బద్రుద్దీన్, నాగపూరి రాజు తదితరులు?

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 60 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌ల కృషి హర్షణీయం

చర్లపల్లి, జనవరి 20: పేదల సంక్షేమమే ధ్యేయంగా లయన్స్‌క్లబ్‌లు కృషి చేయడం హర్షణీయమని ఫార్మర్, బ్యూరోక్రాట్ సివిల్ మెంటర్, సీఎస్‌బీ, ఐఏఎస్ అకాడమి అధినేత మల్లవరపు బాలలత పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని పారిశ్రామికవేత్తల భవనంలో లయన్స్ క్లబ్ రిజియన్ చైర్‌పర్సన్ పోచంపల్లి వెంకట రమణారావు చేసిన సేవలను కొనియాడుతూ పేదలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంజర్నేషనల్ డిస్ట్రిక్ 320హెచ్ తిలక్, రీజియన్ చైర్‌పర్సన్ మాధవి, రిజియన్ సలహాదారులు మనోహర్‌రాజు, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ వైఎం.ధర్, ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు సునైనా అమీనా, గంప నాగేశ్వర్‌రావు, విశ్వేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రావు, సురేశ్, తులసీదాస్‌రెడ్డి, ఎస్‌బీ.అలీలతో పాటు పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

టీఎస్ఐఐసీ ఖాళీ స్థలం పరిశీలన

మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పర్యటిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు

కమ్యూనిటీహాల్, పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎంపీ ఈటల హామీ

మల్లాపూర్,జనవరి 20: నెహ్రూనగర్‌కాలనీలో ఎన్ఎఫ్‌సీ ప్రహరీకి ఆనుకొని ఉన్న టీఎస్ఐఐసీకి చెందిన ఖాళీస్థలంలో కమ్యూనిటీహాల్, పార్కులను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ సర్వేనంబర్ 43,44,45లోని ఎన్ఎఫ్‌సీ సంస్థ ప్రహరీకి ఆనుకొని ఉన్న టీఎస్ఐఐసీకి చెందిన ప్రాంతాన్ని ఎంపీ ఈటల పరిశీలించారు. ఇదే స్థలంలో కమ్యూనిటీహాలు, పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటీవల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేకు, స్థానికులకు ఇచ్చిన హామీ మేరకు సదరు స్థలాన్ని ఎంపీ సోమవారం పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ స్థానికులకోసం ఈ స్థలంలో కమ్యూనిటీహాలు, పార్కులను అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడుతామనని, సంబంధిత అధికారులతో ఈ విషయంపై మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జీ.శ్రీనివాస్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్థానికులు భాస్కర్, లక్ష్మీనారాయణ, బాబు,దుర్గయ్య, వాసు, అంజి తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సోమవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సందేశ పుస్తకాన్ని రూపొందించాలని, పోలీసు బందోబస్తు పక్కాగా ఉండాలని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ,ఏసీపీ రాములు, ఏఓ రాంమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన వీఎన్‌రెడ్డినగర్ కాలనీవాసులు, చిత్రంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి

చర్లపల్లి, జనవరి 20: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీలను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఎన్‌రెడ్డినగర్ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి పలు సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యంగా పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను త్వరగా పూర్తి చేసి ప్రధాన రోడ్లతో పాటు అంతర్గత రహదారులను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా డివిజన్‌లలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, డివిజన్‌లలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బీకాలనీ, మల్లాపూర్ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కనకరాజుగౌడ్, బన్నాల ప్రవీణ్, వంజరీ ప్రవీణ్, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇండ్లు

ఘట్‌కేసర్ మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ రమాదేవి

- ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశంలో స్పష్టం చేసిన చైర్‌పర్సన్ భర్త
- తీవ్రంగా వ్యతిరేకించిన కౌన్సిలర్ రమాదేవి
- అర్హులకు పథకాలు ఇవ్వాలని డిమాండ్

ఘట్‌కేసర్,జనవరి20: కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించిన వ్యక్తులకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయిస్తారని మున్సిపల్ చైర్‌పర్సన్‌పావనియాదవ్ భర్త జంగయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సమావేశంహాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీలతో ప్రత్యేక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు, కొత్త పథకాలకు దరఖాస్తుల స్వీకరణపై సమావేశంలో చర్చ జరుగుతుండగా చైర్‌పర్సన్ భర్త జంగయ్య యాదవ్ సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు కాంగ్రెస్ పార్టీ సూచించిన వారికే వర్తిస్తుందని చెప్పటంతో కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి కానీ, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే కేటాయింపు ఎలా చేస్తారని అంటారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ప్రభు త్వ పథకాలు వర్తింపచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జై బీఆర్ఎస్, జై కేసీఆర్ అంటు సమావేశంలో నినాదాలు చేశారు. పార్టీలకతీతంగా అర్హులైన పేదలను గుర్తించాలని డిమాండ్ చేశారు. అధికారిక సమావేశమా, కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు అనురాధ, సంగీత ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, ఆంజనేయు లు గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఉన్నారు.

సీసీ రోడ్డుతో శాశ్వత పరిష్కారం

జవహర్‌నగర్, జనవరి 20: జవహర్‌నగర్‌లో గుంతల రోడ్లతో ప్రజలు దశాబ్దాలుగా అవస్థలు పడేవారని... సీసీ రోడ్లతో శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ శివాజీనగర్‌లో కార్పొరేటర్ గుండ్రాతి లక్ష్మీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ వేణు, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, నాయకులు రమేష్‌చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్, జనవరి 20 : 33/11 కేవీ నూతన్‌కల్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా 11కేవీ భారతి ఫీడర్, నూతన్‌కల్, లింగాపూర్, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు 33/11 బండమాదారం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యా హ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బండమాదారం, శ్రీరంగవరం, రాయిలాపూర్, గిర్మాపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

బైక్‌లు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

ఘట్‌కేసర్, జనవరి 20: ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధి కొండాపూర్‌లో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొండపూర్ సమీపంలోని విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ ఎదురుగా కీసర మండలం భోగారంలోని హోలీ మేరి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న చరణ్ కుమార్, సత్యప్రకాష్‌లు ద్విచక్రవాహనంపై కళాశాలకు వెళుతున్నారు. కీసర నుంచి ఘట్‌కేసర్ వైపు ఎదురుగా ద్విచక్రవాహనంపై వస్తున్న గులాం అహ్మద్, మహేశ్వర్ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సత్యప్రకాష్ తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో ఉండగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అమ్మవారి చీరల పంపిణీ

కీసర, జనవరి 20: శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి గత సంవత్సరకాలంగా భక్తులు తీసుకొచ్చిన చీరలను ఎస్సీ బస్తీలో సోమవారం ఇంటింటికి తిరిగి కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పూడూర్‌లో అగ్ని ప్రమాదం

మేడ్చల్, జనవరి 20: పూడూర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రభుత్వ భూమితో పాటు స్థానికంగా ఉన్న రైతుల పొలాల వద్ద పెద్దగా మంటలు ఎగిసిపడిన సంఘటన ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు... పూడూర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిలో కొన్ని రోజులుగా గుర్తు తెలియని కంపెనీ వ్యర్థాలను పడవేస్తుంది. సోమవారం మధ్యాహ్నం ఆ వ్యర్థాల్లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. గాలులు వీస్తుండడంతో పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల వద్ద పిచ్చిమొక్కలు అంటుకున్నాయి. విషయాన్ని గమనించిన స్థానికులు, రైతుల ఆ మంటల కారణంగా తమ వ్యవసాయ పొలాలకు నష్టం వాటిళ్ళవచ్చునని భయాందోళనకు గురయ్యాడు. సమాచారం అందుకున్న తుర్కపల్లిలోని అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ఆస్థి నష్టం, ప్రాణనష్టం జరుగలేదని అధికారులు వివరించారు.

23న తూంకుంట మల్లికార్జునస్వామి కల్యాణం

శామీర్‌పేట, జనవరి 20: ఈనెల 23న తూంకుంట మల్లికార్జున స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తూంకుంట మల్లన్న స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కల్యాణం, జాతరను జయప్రదం చేయాలని కోరారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, జనవరి 20: చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ ఇందిరా గృహ కల్ప కాలనీ, మజీద్ ఈ అబ్దుల్ రజాక్ బాదర్‌లలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించి స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభుగౌడ్, ముత్యాలు, యాసీన్, వెంకట్‌రెడ్డి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ ఇందిరా గృహ కల్ప కాలనీలో సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీదేవి

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేస్తున్న కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య అన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీర ప్రాజెక్టును ఏర్పాటు చేసి నీరాను అందించాలని, ఈత, తాటి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు స్థాపించి గౌడ కుల యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనికోరారు. గీత కార్మికులకు ఇచ్చే పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాలని, ఏజెన్సీ ఏరియాల్లో సొసైటీలను పునరుద్ధరించాలని, పొట్టి రకం ఈత, తాటి చెట్లను పెంచడానికి భూమి లేని సొసైటీలకు 5 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు రాజుగౌడ్, ఆంజనేయులు గౌడ్, యాదగిరి గౌడ్, చంద్రయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, లలిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేస్తున్న దేవస్థానం ధర్మకర్తలు

శామీర్‌పేట, జనవరి 20 : తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌లోని శ్రీ సీతారామస్వామి దేవస్థానం ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం జరిగింది. దేవస్థానం చైర్మన్‌గా పెండం లక్ష్మీనారాయణ(నాని) ధర్మకర్తలుగా ఎల్లెంకి భార తి, వనందాస్ మురళిగౌడ్, భీమిడి నీలం సంజీవరెడ్డి(కొండల్‌రెడ్డి), నానిగల్ల హరిగోపాల్, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీశ్‌గౌడ్, ఎక్స్‌ఆఫిషియో మెంబర్ కందాల రామాచార్యులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పెక్టర్ మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యఅతిథులతో పాటు గ్రామస్తులు, భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, నర్సింగ్‌రావుగౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్, ఆలయ మాజీ చైర్మన్లు వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పీసరి శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌ముదిరాజ్, లావణ్య శంకర్‌గౌడ్, వెంకటేశ్, వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ జైపాల్‌రెడ్డి, శంకర్‌గౌడ్, రమణారెడ్డి, శ్రీనివాస్, ముజీబుద్దీన్, టీపీసీసీ కార్యదర్శి మైపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్‌గౌడ్, పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల కాలనీకి కరెంట్ కట్



చీమ్మచీకట్లో నిరసన వ్యక్తం చేస్తున్న చీర్యాల్‌లోని డబుల్ ఇండ్ల కాలనీవాసులు

- అక్రమ కనెక్షన్ల పేరుతో తొలగింపు
- అంధకారంలో చీర్యాల్ డబుల్ ఇండ్ల కాలనీవాసులు
- నిరసన వ్యక్తం చేసిన 40కుటుంబాలు

కీసర,జనవరి 20: చీర్యాల్‌లోని డబుల్ బెడ్‌రూం కాలనీకి ట్రాన్స్‌కో అధికారులు సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో సుమారు 40కుటుంబాలు అంధకారంలో మగ్గుతున్నాయి. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని చీర్యాల్‌లో డబుల్ బెడ్‌రూం కాలనీలో విద్యుత్ అధికారులు అక్రమ కనెక్షన్ల పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో ఆ కాలనీవాసులు రోడ్డుపై ఆందోళనకు చేశారు. ఇవి అక్రమ కనెక్షన్లు కాదని చెప్పినా మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే విద్యుత్ సరఫరాను నిలిపివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చీకట్లో పాములు, తేళ్ల బెడదతో భయంతో బతుకుతున్నామని మా పిల్లలకు చదువు కోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కరెంట్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి



మా ఇండ్లకు వెంటనే విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి. 40 కుటుంబాలు చీకట్లో జీవిస్తున్నం. తమకు సమాచారం ఇవ్వకుండానే కనెక్షన్‌ను కట్ చేశారు. ఇది ఎంతవరకు న్యాయం. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

\- సత్తమ్మ కాలనీవాసురాలు

నేటి నుంచి గ్రామ సభలు

ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సభల నిర్వహణపై అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో గీతారెడ్డి.

ఘట్‌కేసర్, జనవరి 20: ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 గ్యారంటీల అమలు కోసం జరుగనున్న గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో గీతారెడ్డి అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో గ్రామ సభల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు పథకాలపై మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 21న మాదారం, అంకుషాపూర్, మర్రిపల్లిగూడ, 22న అవుషాపూర్, ఘనపూర్, వెంకటాపూర్, 23న ఎదులాబాద్, ప్రతాపసింగారం, కొర్రెముల, 24న చౌదరిగూడ, కాచవానిసింగారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హులైన అభ్యర్థుల ఎంపికతో పాటు కొత్త ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు. గ్రామ సభలను విజయవంతం చేసేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్, ఏవో ఎం.ఏ.బాసిత్, ఎంపీవో రవి, కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

భోగారం వార్డులో...

కీసర: నాగారం మున్సిపల్ పరిధిలోని భోగారం వార్డు కార్యాలయంలో ఈనెల 21వ తేదీ మంగళవారం వార్డు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వార్డు కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. అందుకు గ్రామంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల నేతలు, పలు పార్టీ నేతలు హాజరుకావాలని సూచించారు.

డేకేర్ సెంటర్, శాశ్వత భవనం నిర్మించాలి



డీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఆసరా కమిటీ ప్రతినిధులు

ఉప్పల్, జనవరి 20: ఆసరా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను పలువురు ప్రతినిధులు కలిశారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. డేకేర్ సెంటర్, శాశ్వత భవన నిర్మాణం చేపట్టేవిధంగా చూడాలని కోరారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఆసర కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సభ్యులు సాయిబాబా, శ్రీశైలం, ఎల్లేష్, పాల్గొన్నారు.

అభివృద్ధికి పనులకు కౌన్సిల్ ఆమోదం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20: మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 20 వార్డుల్లో పలు అభివృద్ధి పనులను నిమిత్తం రూ.3కోట్ల 80 లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 5 ఏండ్లలో మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించారని, అందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, డీఈ రఘు, కౌన్సిలర్లు సరిత, నాగేష గౌడ్, కళావతి, లక్ష్మి, లావణ్య, అనంత్ రెడ్డి, సబితా, అనిత, రేణుక, ప్రియాంక,శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, హరిబాబు, శ్రీనివాస్,సుమిత్ర, కో–ఆప్షన్ సభ్యులు షఫి, అశోక్‌గౌడ్, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం సమావేశం

ఉప్పల్, జనవరి 20 : మున్నూరుకాపు సంఘం సమావేశం చిలుకానగర్‌లోని జల్లి మోహన్ నివాసంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షులు నరసింహ, నవీన్, జనరల్ సెక్రటరీ పార్వతం వెంకటేష్, కోశాధికారి నరేష్‌కుమార్, రాజు, ప్రశాంత్, శరత్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

చర్లపల్లి, జనవరి 20: చెత్త రహిత సర్కిల్‌గా కాప్రాను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, కుషాయిగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ బాపురెడ్డిలు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో చెత్త తరలింపుపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆర్ఆర్ఆర్ పనితీరుపై సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్ఆర్ఆర్ సిబ్బందికి నిరుపయోగ వస్తువులు అందజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ జవాన్లు రాజన్, రామకృష్ణ, దశరథ్, కృష్ణ, ఎస్ఎఫ్ఏలు మంజుల, సుజాత, లక్ష్మి, శిరీషా, అరవింద్, అశ్విన్, ప్రసాద్, వరలక్ష్మి, అంజలి,పారిశుధ్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 20 : తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కూకట్‌పల్లికి చెందిన సంతోష్‌కుమార్ నియమితులైయ్యారు. సోమవారం తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు చేతుల మీదుగా సంతోష్‌కుమార్ నియామక పత్రం అందుకున్నారు. సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE DISTRICT JUDGE CUM FAMILY COURT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT KUSHAIGUDA

F.C.O.P. No. 369 OF 2024

BETWEEN:
Ch.Sridevi @ Cornelius Sridevi ...Petitioner
AND
Immanuel Rajkumar Cornelius Respondent

To.
Immanuel Rajkumar Cornelius, S/o.Bernard, Aged about 63 Years, Occ: Not Known, R/o. H.No.2-16-78, Road No.1, Prashanth Nagar, Uppal, Medchal-Malkajgiri Dist-039.

Please take notice that the above case is filed against Respondent for dissolving the marriage dated 08-11-1989 Under Section 27(1a) of Special Marriage, and the above case is posted to 30-01-2025 for your appearance. Hence you may appear before the said court on 30-01-2025 at 10:30 AM by person of through Advocate if any in the said Court at 10:30 A.M. if you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- P. SRINATH, Advocate
#103, Sunandha Apartments, Opp. TV Tower, Malakpet, Hyderabad-500036, Ph: 040-29700196
E-mail:psnath5445@gmail.com

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE AND SESSIONS JUDGE-CUM FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
F.C.O.P. No. 599 of 2022

BETWEEN:
V.SWATHI ...PETITIONER
AND
V.PRADEEP REDDY ...RESPONDENT

To
Veeravally Pradeep Reddy, S/o. Late V.Ram Reddy, Aged 40 years, Occ: Business, R/o. H.No. 5-109/5, Flat No. 101, Road No. 6, Thanmal Enclave, Near Vijaya Hospital, Uppal Depot, Medchal-Malkajgiri District-500 039.

WHEREAS the above named petitioner filed a case against you for the divorce. Therefore, you are hereby directed to appear before the above mentioned Hon'ble Court in person or through an Advocate on 06-02-2025 at 10.30 AM, failing which, the matter will be heard and determined on merits in your absence without any further Notice to you.

//BY THE ORDERS OF THE HON'BLE COURT//
M/s. SATYA LAW CHAMBER
P.SATYANAND, Advocate
H.No. 9-50/A/1, Hanuman Nagar Colony, 1st Floor, Beside S.R. Digi School, Boduppal, Hyderabad-500 092,
9182220670.
Counsel for Petitioner